ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్రమోది మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.
2. ఇండో ఫసిపిక్ దేశాలకు భారత్ 40 మిలియన్ డోస్ ల వ్యాక్సిన్ అందజేయనుంది.
3. అంతర్జాతీయ పర్యాటక అభివృద్ధికి భారత్ చొరవ తీసుకుంటుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు.
4. భారత్ - బంగ్లాదేశ్ జట్ల మధ్య చెన్నై లో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో భాగంగా నాలగోరోజు ఆట ఈ రోజు కొనసాగుతుంది

.......................................................

**EVE. PM-US VISIT**

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తో డెలావర్ లోని విల్మింగ్టన్ లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. బైడెన్‌తో జరిపిన చర్చలు చాలా ఫలవంతంగా సాగాయని మోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసే పలు అంశాలపై చర్చలు జరిగాయని రెండు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించి, కొత్త మార్గాలు కనుగొనేందుకు ఈ సమావేశం బాటలు పరుస్తుందని మోది ఆశాభావం వ్యక్తం చేశారు. మోది క్వాడ్ నేతల ఆరో

వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో క్వాడ్ భాగస్వాములైన అమెరికా, జపాన్, భారత్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన సభ్యులు వాతావరణ మార్పులు మొదలుకొని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై చర్చించారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి, ప్రగతి, సమృద్ధి కోసం పని చేసే భావ సారూప్యత కలిగిన నాలుగు దేశాలతో ఏర్పడ్డ క్వాడ్ అతి కీలక కూటమిగా ఎదుగుతోందని నరేంద్ర మోది వెల్లడించారు. ఈరోజు మోది న్యూయార్క్ లో ప్రవాస భారతీయులు, అమెరికన్ కంపెనీల ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. రేపు ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో జరిగే 'సమ్మిట్ ఆఫ్ ధ ఫ్యూచర్' సదస్సులో 'మెరుగైన భవిష్యత్తుకు బహుళ పరిష్కారాలు' అన్న అంశంపై ప్రసంగిస్తారు. అంతకుముందు ఫిలడెల్ఫియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి ప్రవాసభారతీయలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘనస్వాగతం పలికారు మోడీ మోడీ అంటూ నినాదాలు చేశారు. డెలావేర్‌లోని విల్మింగ్టన్, అక్కడి ప్రవాస భారతీయులుతో సంభాషించారు. యుఎస్‌లో భారతీయ సమాజం తమకంటూ ప్రత్యేకతను చాటుకుందని వారితో సంభాషించడం ఎప్పుడూ ఆనందంగా ఉంటుందని సామాజిక మాధ్యమాల వేదికగా పేర్కొన్నారు. ......NSD

**AIR Chief:**

ఎయిర్ స్టాఫ్ కొత్త ఛీఫ్ గా ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఎయిర్ స్టాఫ్ వైస్ ఛీఫ్ గా వ్యవహరిస్తున్న అమర్ ప్రీత్ సింగ్, ఈ నెల 30న ఎయిర్ ఛీఫ్ మార్షల్ వివేక్ రామ్ చౌదరీ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. నేషనల్ డిఫెన్స్ అకాడెమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, నేషనల్ డిఫెన్స్ కాలేజీల్లో చదువుకున్న అమర్ సింగ్ భారత వైమానిక దళంలోని ఫైటర్ పైలట్ విభాగంలో 1984 డిసెంబర్ లో చేరారు. 40 ఏళ్ళ సర్వీసులో కమాండ్, స్టాఫ్, ఇన్స్ట్రక్షనల్, విదేశీ నియామకాల్లో సేవలు అందించారు. మాస్కోలోని MIG-29 అప్ గ్రేడ్ ప్రాజెక్టు మేనేజ్ మెంట్ బృందానికి అమర్ ప్రీత్ సింగ్ టెస్ట్ పైలట్ గా నేతృత్వం

వహించారు. జాతీయ ఫ్లైట్ టెస్ట్ కేంద్రంలో ప్రాజెక్టు డైరెక్టర్ గా వ్యవహరిస్తూ తేలికపాటి యుద్ధ విమానమైన తేజస్ ను పరీక్షించారు. ......NSD

**SHAH-POONCH RALLY**

ప్రధానమంత్రి నరేంద్ర మోది నాయకత్వంలో జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదం నుంచి శాంతి వైపు పయనిస్తూ అపూర్వమైన మార్పును సాధిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. పూంచ్ జిల్లాలోని మెంధార్ లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కాశ్మీరీ యువత చేతుల్లో ఇప్పుడు రాళ్ళకు బదులు ల్యాప్ టాప్స్ కనిపిస్తున్నాయని అమిత్ షా వ్యాఖ్యానించారు. జమ్మూ కాశ్మీర్ లో ప్రజాస్వామ్యం మూడు పలుకుబడి కలిగిన కుటుంబాల చేతిలో బందీగా మారిందని, కానీ 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక పంచాయత్, బ్లాక్, జిల్లా స్థాయి ఎన్నికలు జరగడంతో కింది స్థాయి నుంచి ప్రజాస్వామ్యం బలోపేతమైందని హోం మంత్రి చెప్పారు. NDA ప్రభుత్వ కృషి వల్లే కొన్ని వేల మంది కాశ్మీరీ యువతీ యువకులు ఎన్నికల్లో పోటీ చేసి తమ ప్రజాస్వామ్యక హక్కును వినియోగించుకుంటున్నారని షా అన్నారు. ......NSD

**CBI RGKAR**

కొలకొత్త ఆర్‌జి కర్ ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ - సిబిఐ సిజిఓ కాంప్లెక్స్‌లో ముగ్గురు వైద్యులను విచారిస్తోంది. బర్ధమాన్ మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ బీరుపాక్ష బిస్వాస్, కోల్‌కతాలోని ఎస్ఎస్‌కెఎం మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ అవిక్ దే, ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ సౌరవ్ పాల్‌లను విచారిస్తున్నారు. ......NSD

**JAPAN RAINS**

జపాన్‌లో ఇషికావా ప్రాంతంలో కుండపోత వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఒకరు మరణించగా ఏడుగురు గల్లంతయ్యారు. ఈ ప్రాంతంలో పెను వరదలు

వస్తాయని వాతావరణ నిపుణులు హెచ్చరించడంతో సుమారు 40,000 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు ఆదేశించారు. ఇషికావా ప్రాంతంలో ఈరోజు కుండపోత వర్షం కురుస్తుందని జపాన్ వాతావరణ సంస్థ హెచ్చరికను జారీ చేసింది. ......NSD

**PIYUSH GOYAL**

2027 నాటికి భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని, వృద్ధి రేటు దాదాపు 7 శాతంగా ఉంటుందని కేంద్ర వాణిజ్యం , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. నిన్న లావోస్‌లో జరిగిన 12వ తూర్పు ఆసియా ఆర్థిక మంత్రుల సమావేశంలో గోయల్ మాట్లాడుతూ.. తూర్పు ఆసియా సమ్మిట్ ఫోరమ్‌ను బలోపేతనికి భారతదేశం కట్టుబడి ఉందన్నారు. వాణిజ్య సంబంధాలు పెంపొందించటం, ఉద్యోగ కల్పన, ఆర్థిక బలోపేతం కోసం పెట్టుబడి అవకాశాలు మెరుగుపరచుకోవడం వంటి పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో సహకరిస్తున్న అక్కడి ప్రవాస భారతీయులతో మంత్రి సంభాషించారు. . .....NSD

**DELHI – PORTFOLIO ALLOCATION**

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖలను కేటాయించారు. కొత్త మంత్రివర్గంలో ప్రస్తుతం సీఎంతో పాటు ఐదుగురు సభ్యులున్నారు. ముఖ్యమంత్రి అతిషి విద్య, విద్యుత్ , ఆర్థిక సహా 13 శాఖలకు నాయకత్వం వహిస్తారు. ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆరోగ్యం, పట్టణాభివృద్ధి ,సాంఘిక సంక్షేమం సహా ఎనిమిది శాఖల బాధ్యతలను నిర్వహిస్తారు. గోపాల్ రాయ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ తో సహా పలు విభాగాలు కేటాయించారు. కైలాష్ గెహ్లాట్‌కు రవాణా, పరిపాలన, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ, హోం అండ్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ విభాగాలు కేటాయించారు. ముఖేష్ అహ్లావత్‌కు

కార్మిక, ఉపాధితో సహా ఐదు విభాగాలు, ఇమ్రాన్ హుస్సేన్ కు ఆహారం ,సరఫరా శాఖలు కేటాయించారు. ప్రమాణ స్వీకారం చేసిన మంత్రుల శాఖల పంపిణీకి సంబంధించిన ప్రతిపాదనను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమోదం కోసం ముఖ్యమంత్రి పంపారు. ......NSD

**BJP CONGRESS BRIEFING**

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా పలు సిక్కు సంస్థల ప్రతినిధులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్‌ని కలిశారు. బీజేపీ నేత మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిక్కు సమాజంలో భయానక వాతావరణాన్ని సృష్టించాయని అన్నారు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ......NSD

**JARKAND EC**

జార్ఖండ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని భారత ఎన్నికల సంఘం -ఈసీఐ బృందం రేపటి నుంచి రాంచీలో రెండు రోజులు పాటు పర్యటిస్తుంది. అక్కడి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈసీ బృందం సమావేశమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కె.రవికుమార్ తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి ,కేంద్ర బలగాల సమన్వయకర్తలతో సహా జిల్లా ఎన్నికల అధికారులు, అన్ని జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు, DGPతో ఈసీ బృందం సమావేశం కానుంది. ......NSD

**SRI LANKA – COUNTING**

శ్రీలంకలో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 75 శాతం పోలింగ్ నమోదైంది. ప్రస్తుతం ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది. పోస్టల్ బ్యాలెట్లలో యన్ పిపి నాయకులు అనురా కుమారా దిషా నాయకే ఆధిక్యంలో ఉన్నారు. ఎలాంటి అల్లర్లు చోటు

చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా నిన్న రాత్రి నుంచి దేశవ్యాప్త కర్ఫ్యూ విధించారు. ఈరోజు తుది ఫలితాలు ప్రకటించేందుకు కృషి చేస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ......NSD

**G20 - MINISTERIAL MEETING**

అంతర్జాతీయ పర్యాటక అభివృద్ధికి భారత్ చొరవ తీసుకుంటుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. బ్రెజిల్ లో జరుగుతున్న జీ-20 దేశాల మినిస్టీరియల్ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ.. గ్రీన్ టూరిజం అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. స్థిరమైన సామాజిక ఆర్థిక అభివృద్ధిలో పర్యాటకం, సంస్కృతి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పర్యాటక అభివృద్ధిలో గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, స్కిల్ డెవలప్ మెంట్, ఎంఎస్ఎంఈ, గమ్యం నిర్దేశం అనే ఐదు అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పర్యాటకుల సందర్శనను సులభతరం చేయడంతోపాటు ఈ రంగంలోని సమస్యలపై మాట్లాడారు. ......NSD

**PM - CANCER MOONSHOT INITIATIVE**

ఇండో ఫసిపిక్ దేశాలకు భారత్ 40 మిలియన్ డోస్ ల వ్యాక్సిన్ అందజేయనున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా క్వాడ్ సమావేశంలో నిర్వహించిన క్యాన్సర్ మూన్ షాట్ ఈవెంట్ లో ప్రధాన మంత్రి ప్రసంగించారు. క్యాన్సర్ ను గుర్తించడం, నివారించడం, చికిత్స చేయడానికి వినూత్న వ్యూహాలు అమలు చేయడంపై చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశం నిర్వహించిన అమెరికా అధ్యక్షుడు బైడెన్ కు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఇండో ఫసిపిక్ సమూహం కోసం వ్యాక్సిన్ సరఫరాకు క్వాడ్ చొరవను అభినందించారు. క్వాడ్ దేశాల మధ్య భాగస్వామ్య సంకల్పాన్ని ఈ సమావేశం ప్రతిబింభిస్తుందని అన్నారు. ......NSD

**EVE. CRICKET - STUMPS**

చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో భాగంగా నాలగోరోజు ఈ ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. భారత్ విజయం సాధించాలంటే భారత్‌కు మరో ఆరు వికెట్లు అవసరం. అంతకుముందు మూడో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 37.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. ఆట ముగిసే సమయానికి నజ్ముల్ హుస్సేన్ షాంటో 51 పరుగులతో, షకీబ్ అల్ హసన్ 5 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు. ఇక భారత బౌలర్లు రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు, జస్ ప్రీత్ బుమ్రా ఒక వికెట్ తీశారు. అంతకుముందు భారత్ 4 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసి సెకండ్ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ ఎదుట 515 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ......NSD

**SHUKLA : ANJALI MP-I 22.09.2024**

**JHARKHAND - EC**

An Election Commission of India (ECI) team led by Chief Election Commissioner Rajiv Kumar will be on a two-day visit to Ranchi from tomorrow to review the preparations for upcoming assembly elections in Jharkhand. State Chief Electoral Officer K Ravi Kumar said, the ECI team will meet representatives of political parties in Ranchi. They will also meet Chief Electoral Officer, State Police Nodal Officer and Central Forces Coordinator to review the preparations. The ECI team will also review the preparations with District Election Officers and Superintendents of Police from all districts, the Chief Secretary and DGP. Assembly elections in Jharkhand is due this year.

**KK LAL/RANCHI/MAIL/0458**

**KGS EP-II 21-09-24**

**EVE. JAPAN RAIN**

**In Japan, One person has died and seven others are missing, after torrential rains caused floods and landslides in the Ishikawa region of northern Japan.**

The Local authorities reported that the deceased were swept away by rivers in Suzu, Wajima and Noto, municipalities. Moreover, nearly **40,000** people have been ordered to evacuate after **weather forecasters warned of major flooding in the region**. About 18,000 people in the city of Wajima and another 12,000 in Suzu have been told to seek shelter in safe zones of Ishikawa Prefecture, on Honshu Island.

Earlier, the Japan Meteorological Agency has issued its life-threatening alert for torrential rain in the Ishikawa region **which is expected to last until tomorrow afternoon**. 12 rivers in the region have breached their banks. Mudslide alerts have been also issued for parts of Ishikawa, Yamagata, and Niigata Prefectures.

**OMVESH/NET/2002**

**SHUKLA MP-I 22.09.2024**

**PIYUSH GOYAL-EAST ASIA SUMMIT**

Commerce and Industry Minister, Piyush Goyal has said that India is on the way to become the third largest economy by 2027 with the country's growth rate projected at around 7 percent. While addressing the 12th East Asia Summit Economic Ministers' Meeting in Laos yesterday, Mr. Goyal reiterated the country's commitment to strengthen the East Asia Summit Forum and acknowledged its role in promoting peace, stability and economic prosperity.

Mr. Goyal also spoke about the country's commitment to an open, transparent and inclusive World Trade Organization reform process, emphasizing a rules-based system with principles of non-discrimination, inclusivity, and Special and Differential Treatment.

The Minister also interacted with the Indian diaspora and community members acknowledging their invaluable contributions to enhancing bilateral relations between the two countries.

**CB/SUMIT/SUPARNA/0404**

**SHUKLA MP-II 22.09.2024**
**PM-BIDEN MEETING-QUAD**

Prime Minister Narendra Modi has said, QUAD is committed for a free, open, inclusive and a prosperous Indo-Pacific. In his opening remarks at the QUAD Leaders Summit in Delaware, US, the Prime Minister stressed that Quad is here to stay, to assist, to partner and to complement.

Mr Modi added that the QUAD Summit is taking place at a time when the world is surrounded by tensions and conflict and the QUAD countries working together on the basis of shared democratic values is very important for the entire humanity.

**(S/B PM MODI)**

Prime Minister stressed that the grouping is not against anyone and supports rules-based international order, respect for sovereignty and territorial integrity, and peaceful resolution of all issues. He said that free, open, inclusive and prosperous Indo-Pacific is a shared priority and a shared commitment of Quad countries.

**(S/B PM MODI)**

The Prime Minister said that together, QUAD countries have taken many positive and inclusive initiatives in areas like health, security, critical and emerging technologies, climate change and capacity building.

Mr. Modi further expressed his happiness in organizing the QUAD Leaders Summit in India in 2025.

Before taking part in the QUAD Summit, Prime Minister Modi held bilateral talks with US President Joe Biden in his hometown Delaware, Wilmington last night. In a special gesture, the US President hosted Mr Modi at his residence at Greenville in Delaware. The meeting between the two leaders lasted for an hour. The two leaders identified new pathways to further deepen India-US Comprehensive Global Strategic Partnership. In a social media post, the Prime Minister said, the talks were extremely fruitful. He thanked the US President for hosting him at his residence. The discussions focused on ways to further deepen the India-United States bilateral partnership in areas of mutual interest. The Leaders exchanged views on global and regional issues, including the Indo-Pacific region and beyond. In a social media post, President Biden said, the United States' partnership with India is stronger, closer, and more dynamic than any time in history.

Prime Minister Modi will address a gathering of the Indian Community in New York today. Mr. Modi will also be interacting with CEOs of leading US-based companies to foster greater collaborations between the two countries in the area of cutting-edge technology.

Tomorrow, the Prime Minister will address the 'Summit of the Future' at the United Nations General Assembly in New York. The theme of the Summit is 'Multilateral Solutions for a Better Tomorrow'. A large number of global leaders are expected to participate in the Summit. On the sidelines of the Summit, Prime Minister would be holding bilateral meetings with several world leaders and discuss issues of mutual interest.

Upon his arrival at Philadelphia International Airport yesterday, Mr. Modi was greeted with a rousing welcome by members of the Indian diaspora, who had gathered in large numbers to show their support. The Prime Minister witnessed Garba performed by members of the Indian diaspora in Hotel duPont, Wilmington, Delaware and interacted with them.

**HIMANI RANA/NEW YORK/MAIL/0357**

## PARAS/SUDHIR::SUSHMA NP-I 21.09.2024

## CBI RG KAR

Central Bureau of Investigation, CBI is interrogating three doctors at

CGO Complex in Kolkata in relation to the RG Kar incident. Dr Birupaksha Biswas of Bardhaman Medical College, Dr Avik De of SSKM Medical College of Kolkata and Dr Saurav Paul of RG Kar Medical College are being interrogated. All the doctors are believed to be closed to the arrested former principal Sandip Ghosh of the R G Kar Medical College. <><><>

**KALYAN LAHA/KOLKATA/MAIL/2216 HRS**

**SHUKLA MP-I 22.09.2024**

**BJP-CONGRESS BRIEFING**

Several Sikh organizations and committees from across the country met Minister of State for Home Nityanand Rai regarding the statement made by Lok Sabha Leader of Opposition and Congress MP Rahul Gandhi in the US. BJP leader Manjinder Singh Sirsa stated this while addressing the media in New Delhi. He said that Mr. Gandhi's remarks have created an atmosphere of fear within the Sikh community. He further urged Rahul Gandhi to withdraw his statement, emphasizing that this is the demand of the Sikh delegation.

**CB/PALLAVI/**0433

**SHUKLA MP-I 22.09.2024**

**G20 - MINISTERIAL MEETING**

Tourism Minister Gajendra Singh Shekhawat has said that India's initiative of setting up a Dashboard for Global Best Practices receives robust support and commendation at the G-20 Ministerial Meeting in Brazil. Speaking at the conference, he added the country is committed to pushing the agenda for green tourism and embraced the collective power of collaboration.

The Minister emphasized on the vital role of tourism and culture in sustainable socio-economic development and nature positive tourism. He also outlined five key areas for sustainable tourism which include Green Tourism, Digitalization, Skills Development, Tourism MSMEs and Destination Management. He also held bilateral talks with his counterparts from various countries to discuss issues for facilitating tourist flows as well as other issues of significance to the tourism sector.

**CB/SUMIT/SUPARNA/0408**

**SHUKLA : ANJALI MP-I**

**22.09.2024**

**PM - CANCER MOONSHOT INITIATIVE**

Prime Minister Narendra Modi has said that India will contribute 40 million vaccine doses for Indo-Pacific countries under GAVI-the Vaccine Alliance and QUAD initiatives. Mr Modi was speaking at the Cancer Moonshot Event, on the sidelines of the Quad Summit. The initiative aims at implementation of innovative strategies to prevent, detect and treat cancer.

PM Modi thanked President Biden for organising this event and stated that it reflects the shared determination of the Quad countries to provide affordable, accessible and quality health care. Prime Minister mentioned that during the COVID pandemic, the group had taken the Quad Vaccine initiative for the Indo-Pacific and expressed happiness that now the group has decided to jointly tackle challenges like cervical cancer.

**(S/B- PM)**

Mr. Modi said that in cancer care, collaboration is essential for cure. An integrated approach of prevention, screening, diagnosis and treatment is necessary to reduce the burden of cancer. PM added that a very cost-effective cervical cancer screening program is underway in India at a mass scale. PM Modi also mentioned that India is running the world's largest health insurance scheme and special centres have also been set up to make medicines available to everyone at affordable cost. Prime Minister added that India has also developed its own vaccine for cervical cancer and new treatment protocols are also being introduced with the help of Artificial Intelligence.

**(S/B- PM)**

PM Modi said that India is willing to share its experience and expertise. PM reiterated India's vision of One Earth One Health and announced the support of sampling kits, detection kits and vaccines worth 7.5 million dollars. PM Modi also said that India will cooperate in radiotherapy treatment and capacity building. PM also lauded Quad for its human-centric approach.

**HIMANI RANA/ NEW YORK/MAIL/0532**

**SHUKLA : ANJALI MP-II 22.09.2024**

**SRI LANKA - COUNTING**

In Sri Lanka, counting of votes is underway as NPP leader Anura Kumara Dissanayake has taken lead over other candidates in the postal ballots. According to officials, polling for Presidential elections concluded

with a turnout of around 75 percent. The voting remained largely peaceful with stray incidents of election violations.

Meanwhile, the incumbent President had imposed an island wide curfew **last night** as a precautionary measure. The election commission has said that efforts will be made to announce the final results later today.

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/0527**

**SHUKLA MP-I 22.09.2024**

**DELHI-PORTFOLIO ALLOCATION**

Delhi's Chief Minister Atishi has allocated portfolios to her newly sworn-in ministers. The new cabinet currently has five members along with the CM. Chief Minister Atishi will head 13 departments including Education, Power and Finance. Delhi Minister Saurabh Bharadwaj will hold the charge of eight departments including Health, Urban Development and Social Welfare. Gopal Rai will hold three departments including General Administration, Environment, Forest and Wild Life. Kailash Gahlot has been allocated Transport, Administration, Information and Technology, Home and Women and Child Development departments. Mukesh Ahlawat has been allocated five departments including Labour and Employment and Imran Hussain will hold Food and Supply and Election.

The Chief Minister has sent the proposal regarding the distribution of departments among the sworn-in ministers to the Delhi's Lieutenant Governor Vinay Kumar Saxena for approval.

**CB/SAKLEN/0413**

**SHUKLA MP-II 22.09.2024**

**CRICKET**

In Cricket, India need six more wickets to secure victory in the first Test match against Bangladesh at MA Chidambaram Stadium in Chennai. The match will resume at 9:30 am this morning.

Earlier, on day three, Bangladesh were at 158 for the loss of 4 wickets in 37.2 overs when stumps were drawn yesterday evening. Najmul Hossain Shanto on 51 runs and Shakib Al Hassan on 5 runs, were at the crease at close of play. Ravichandran Ashwin troubled the batters and

bagged 3 wickets while, Jaspirt Bumrah got one wicket.

India declared their second innings on 287 for 4 after setting a massive total of 515 runs with the help of Shubman Gill and Rishabh Pant's centuries, putting Indian team firmly in control of the first Test against Bangladesh.

**CB/SUDHIR/NET/0423**